క్లుప్తంగా

రేపు ప్రముఖ వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రముఖ న్యూరోసర్జన్ డాక్టర్ క్రాంతికుమార్ మెదడు, వెన్నముక, నరాలు, తిమ్మిర్లు వంటి ఒళ్లనొప్పులకు చికిత్స అందిస్తారన్నారు. అలాగే కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుంచి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ హితేష్‌రెడ్డి గుండె జబ్బుల సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్య చికిత్సలు అందిస్తారని, ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోండి

కమలాపురం : ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని నియోజకవర్గ నోడల్ అధికారి, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎస్.సుధాకర్ తెలిపారు. శుక్రవారం జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు మండలంలోని పెద్దచెప్పలి గ్రామంలో పోలీస్ కళా జాగృతి బృందంతో కనువిప్పు నాటకాన్ని ప్రదర్శించారు. ప్రలోభాలకు లోను కాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రశాంత ఎన్నికలు జరిగేలా అందరూ సహకరించాలని నాటకం, పాటల రూపంలో సందేశాన్ని ఇచ్చారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ పార్టీల పేరు చెప్పి పంతాలు, పట్టింపులకు పోరాదన్నారు. ఏదైన సమస్య వస్తే తక్షణం పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కమలాపురం సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ హృషికేశ్వర్‌రెడ్డి, గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది, కళాశాల సభ్యులు పాల్గొన్నారు.

రెండో రోజూ.. నామినేషన్లు నిల్


సిబ్బందికి సూచనలు చేస్తున్న డీఎస్పీ సుధాకర్

కమలాపురం : సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా తొలి ఘట్టమైన నామినేషన్ల ప్రక్రియలో రెండో రోజూ శుక్రవారం సైతం ఏ పార్టీకి చెందిన అభ్యర్థి కూడా నామినేషన్లు వేయలేదు. దీంతో వరుసగా రెండో రోజు నామినేషన్లు నిల్‌గా నిలిచాయి. నామినేషన్ పత్రాలు స్వీకరించడానికి రెవెన్యూ, పోలీస్ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు సిద్ధం చేశారు. డీఎస్పీ సుధాకర్ ఆర్‌ఓ కార్యాలయం వద్ద నుంచి మెయిన్ గేట్ వరకు స్పెషల్ పార్టీ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే మెయిన్ గేటు నుంచి రెండు వైపుల 100 మీటర్ల దూరంలో స్టాప్ బోర్డులు ఏర్పాటు చేశారు.

ఉరుసు ఏర్పాట్ల పరిశీలన

కమలాపురం : పట్టణంలో వెలసిన శ్రీ హజరత్ అబ్దుల్ గఫార్ షా ఖాద్రి దర్గాను కమలాపురం సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ హృషికేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. శుక్రవారం దర్గా చేరుకున్న వారు ఈనెల 22 నుంచి జరుగుతున్న ఉరుసు ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించి దర్గా పీఠాధిపతి ఫైజుల్ గఫార్ షా ఖాద్రి, దస్తగిరి స్వామి, మౌలానా స్వామిలతో ఆరా తీశారు. ఉరుసు మహోత్సవాలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తామని సీఐ, ఎస్ఐలు తెలిపారు. దర్గా కన్వీనర్, వైఎస్సార్ సీపీ మైనార్టీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిక


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె రమ్యతారెడ్డి

పెండ్లిమర్రి : మండలంలోని ఎస్.రామాపురం గ్రామానికి చెందిన పలువురు శుక్రవారం టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డిల సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన శివారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, బాలిరెడ్డి, సుబ్బరాయుడు, వెంకటసుబ్బయ్య, వెంకటన్న, సుబ్బయ్యలకు వారు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, ఎంపీపీ వరలక్ష్మి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, ఎంపీటీసీ సునిత పాల్గొన్నారు.

నేడు ఎన్నికల ప్రచారం

వల్లూరు : మండలంలోని లేబాక గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్ననాగిరెడ్డిపల్లె, రాగిమాకులపల్లె, పెద్ద లేబాక, చిన్న లేబాక, బక్కిరెడ్డిపల్లె గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి వైఎస్‌ఆర్‌సీపీ ఎన్నికల ప్రచారం జరుగుతుందని ఆ పార్టీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల సలహాదారుడు రాజోలు వీరారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారని మండలంలోని ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

జగనన్నతో ప్రతి కుటుంబానికి మేలు జరిగింది


వల్లూరు : తప్పెట్లలో ప్రచారంలో పాల్గొన్న పీ రవీంద్రనాథరెడ్డి, అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి, రాజోలు వీరారెడ్డి


వేముల : ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న సతీష్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ ఈసీ దినేష్‌రెడ్డిలు


పులివెందులలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

వల్లూరు : రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు కుల మతాలు, పార్టీలకు అతీతంగా అర్హత గల ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ ఆదర్శవంతమైన పాలనను సాగిస్తున్న జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని కమలాపురం ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి ఓటర్లను కోరారు. మండలంలోని తప్పెట్ల, పుల్లారెడ్డిపేట, చెరువు కిందిపల్లె గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల సలహాదారులు రాజోలు వీరారెడ్డితో కలిసి శుక్రవారం వారు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం వారు ఇంటింటికీ తిరిగి వైఎస్‌ఆర్‌సీపీ కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, కమలాపురం అసెంబ్లీ అభ్యర్థి పీ రవీంద్రనాథరెడ్డిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. జగన్ మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు ఇంటి వద్దే అందుతాయన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మళ్లీ అనేక అబద్ధపు హామీలతో ప్రజలను మోసగించడానికి వస్తున్నాడని వారి మాటలు నమ్మొద్దన్నారు. వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, పార్టీ నేతలు రామచంద్రారెడ్డి, రఘునాథరెడ్డి, రాజారెడ్డి, రవీంద్రారెడ్డి, బాల మైసూరారెడ్డి, బాలసుబ్బారెడ్డి, బండి రామసుబ్బారెడ్డి, ముకుందారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రేనాటి సుబ్బిరెడ్డి, సుబ్బారెడ్డి, పుల్లారెడ్డి, ఓబుల్‌రెడ్డి, నారాయణరెడ్డి, బాబురెడ్డి, బత్తల శంకర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి, ప్రముఖ వైద్యులు ఈసీ దినేష్‌రెడ్డిలు తెలిపారు. శుక్రవారం మండలంలోని దుగ్గన్నగారిపల్లె, అమ్మయ్యగారిపల్లె గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగెళ్ల సాంబశివారెడ్డి, జడ్పీటీసీ వెంకటబయపురెడ్డి, తదితర నాయకులతో కలిసి ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, తదితర పథకాలను అమలు చేశారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి నిరుపేద విద్యార్థి ఉన్నత చదువులు చదవాలన్న ఉద్దేశంతో పాఠశాలలను ఆధునీకరించి ఇంగ్లీషు విద్యాబోధన ప్రవేశపెట్టారన్నారు. ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి, పీసీబీ డైరెక్టర్ మరక శివకష్టారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, సర్పంచులు చెన్నారెడ్డి, అర్జున్, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్‌రెడ్డి, సతీష్‌కుమార్‌రెడ్డి కుమారుడు తుషార్ నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటనారాయణ, వేమనారాయణరెడ్డి, బ్రహ్మంరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మల్‌రెడ్డి, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల టౌన్ : రాబోయే సార్వత్రిక ఎన్నికలు ఏకపక్షం అవుతాయని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మున్సిపల్ చైర్మన్ వరప్రసాదు, సివిల్‌సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధరరెడ్డిలతో కలసి బైపాస్‌రోడ్డు, పాల్‌రెడ్డి నగర్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, నర్సారెడ్డి పెట్రోల్‌బంకు, భాకరాపురం, తదితర ప్రాంతాల్లో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీకి పోటీ చేస్తున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి, పార్లమెంటుకు పోటీచేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డికి మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి, వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్ర ప్రజలకు మేలు జరగాలంటే మళ్లీ జగన్ సీఎం కావాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, జేసీఎస్ ఇన్‌చార్జులు పార్నపల్లి కిశోర్, చంద్రమౌళి, కోఆప్షన్ చంద్రమౌళి, వార్డు కన్వీనర్ శ్రీరంజన్‌రెడ్డి, రంగనాథస్వామి, అంకాలమ్మ ఆలయ చైర్మన్‌లు సుధీకర్‌రెడ్డి, నాగేంద్రప్రసాద్, కౌన్సిలర్ గండిరాము, వైఎస్సార్‌సీపీ నాయకులు రంగాపురం మధు, కొమెర హరినాథ్, కొంగనపల్లి మురళి, పద్మనాభరెడ్డి, మధురెడ్డి, సంపత్, ప్రశాంత్, శేఖర్‌నాయుడు, మస్తాన్‌వలి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చక్రాయపేటలో..

చక్రాయపేట : స్థానిక రాజీవునగర్, పాతదళితవాడ, యార్లవాండ్లపల్లె జోగిరెడ్డిపల్లె, వెన్నపల్లె, వడ్డెపల్లెల్లో వైఎస్ కొండారెడ్డి తనయుడు వైఎస్ రాహుల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సతీష్‌రెడ్డి తనయుడు రోహన్ నాగిరెడ్డిలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు..


తొండూరు : ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ మధురెడ్డి, వైఎస్ అభినయ్‌రెడ్డి


వేంపల్లె : ఓట్లు అభ్యర్థిస్తున్న ఈసీ దినేష్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, తదితరులు

ఫ్యాన్ గుర్తుకు ఓట్లే యాలని ప్రజలను కోరారు. జడ్పీటీసీ శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, సర్పంచు హర్షాద్, ఎంపీటీసీలు శ్రీనివాసులు, గంగిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు శేషారెడ్డి, వీరశేఖరరెడ్డి, నేతలు గంగిరెడ్డి, రఘునాథరెడ్డి, పెద్దరామయ్య, సచివాలయ కన్వీనర్ చంద్ర, బాబు, కృష్ణారెడ్డి, సుబ్బిరెడ్డి, రాజారెడ్డి, మధు, చెన్నప్ప, సుబ్బరాయుడు, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : మండలంలోని నాగూరు గ్రామంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలతో డాక్టర్ ఈసీ దినేష్‌రెడ్డి, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు రవికుమార్‌రెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, కడప పార్లమెంట్ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సంక్షేమం అభివృద్ధిని కొనసాగించేందుకు మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునే అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మీగాయత్రి, సర్పంచ్ జగన్నాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ నా యకులు రామ్మోహన్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : మండలంలోని అగడూరులో మండల వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వైఎస్ మధురెడ్డి ఆయన తనయుడు వైఎస్ అభినయ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ శివశంకర్‌రెడ్డిలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మే 13వ తేదీ జరుగబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్


చెన్నూరులో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ నరేన్ రామంజులురెడ్డి, తదితరులు

అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు శంకర్‌నారాయణరెడ్డి, రాష్ట్ర డైరెక్టర్లు సురేష్‌రెడ్డి, మండల పరిశీలకులు రామమునిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్‌రెడ్డి, తాలూకా కార్యదర్శి దశరథరామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రజనీకాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, బ్రహ్మంరెడ్డి, గౌతంరెడ్డి, రామాంజనేయరెడ్డి, రమణ, వెంకటరామిరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : మండలంలోని కె.చెర్లోపల్లెలో మండల ఇన్‌చార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థిగా వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పీవీ సుబ్బారెడ్డి, యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ కర్నా రమేష్‌కుమార్‌రెడ్డి, కె.చెర్లోపల్లె గ్రామ నాయకులు చంద్ర, రామకృష్ణారెడ్డి, వైస్ సర్పంచ్ పుల్లారెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ నాయకులు బాబురెడ్డి, మల్లికార్జునరెడ్డి, సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, మండల యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

చెన్నూరులో..

చెన్నూరు : స్థానిక మైనార్టీ కాలనీలోని 4, 5 వార్డులలో చింతకొమ్మదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగనన్న ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగి వుంటేనే మళ్ళీ వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని ఆయన ప్రజలను కోరారు. ఎమ్మెల్యే పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. మైనార్టీ నాయకులు అన్వర్‌బాషా, మునీర్ అహ్మద్, జుమన్, నూర్, సాదిక్ అలీ, కరీం, ఫషీర్, అబ్దుల్‌రబ్, వారిష్, హస్రత్, జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, సీఎస్ భాస్కర్‌రెడ్డి, ఆర్‌వీఎస్ ఆర్, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, గణేష్‌రెడ్డి, ఎం.రవిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాసరాజు, గుమ్మల మధుసూదన్‌రెడ్డి, మెడికల్ రవి ఎంపీటీసీలు, సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : మొయిళ్లకాల్వ గ్రామ పంచాయతీలోని ఎస్.రామాపురం, గంగులయ్యగారిపల్లె, కాండ్లోపల్లె, అయ్యవారుపల్లె, రాళ్లపల్లె, మొయిళ్లకాల్వ, మొయిళ్లకాల్వ దళితవాడ గ్రామాల్లో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె,అల్లుడు డాక్టర్ రమ్యతారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డిలు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. తిరిగి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే త్వరలోజరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, ఎంపీపీ వరలక్ష్మి, సింగల్‌విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, జెసీఎస్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపీటీసీ సునిత, సర్పంచ్ బాబాబి, వైఎస్సార్‌సీపీ నాయకులు హుస్సేన్, వెంకటసుబ్బారెడ్డి, ఖాదర్, బ్రహ్మం

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : స్థానిక 4వ వార్డ్‌లోని లక్ష్మీనగర్‌లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి బావమరిది చాగంటి రాజీవ్ ధీరజ్‌రెడ్డి స్థానిక నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం చేశారు. కడప ఎంపీగా పోటీ చేస్తున్న వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ సుధీర్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గోపిరెడ్డి, కొండారెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : ముస్లీం మైనార్టీలకు రక్షణ కావాలంటే ముస్లీంల పక్షపాతి అయిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని హజ్ కమిటీ చైర్మన్ బీఎస్ గౌసులాజమ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఐసీఎల్ మసీద్, జామియా మసీద్, హిదాయ మసీద్, అబ్రార్ మసీద్‌లలో జుమా నమాజ్ అనంతరం మసీద్‌ల బయట స్థానిక మతగురువులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఎస్ బ్రదర్స్, 11వ వార్డు కౌన్సిలర్ పెన్నరషీద్, గడికో రషీద్, మున్సిపల్ వైస్ చైర్మన్ యూసోఫ్, డేవిడ్, మార్కెట్ యార్డు డైరెక్టర్ ఇస్మాయిల్, జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ కరీముల్లా,నాయకులు పాల్గొన్నారు.


మొయిళ్లకాల్వలో ఎన్నికల ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి, డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి


చక్రాయపేట : ఫ్యాన్ గుర్తుకు ఓట్లేయాలని ప్రజలను కోరుతున్న వైఎస్ రాహుల్ రెడ్డి, రోహన్ నాగిరెడ్డి


లింగాల : కె.చర్లోపల్లెలో మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్ అభిషేక్‌రెడ్డి


జమ్మలమడుగులో ఓటు వేయాలని ప్రజలను కోరుతున్న ధీరజ్‌రెడ్డి


ఎర్రగుంట్లలో ప్రచారం చేస్తున్న హజ్ కమిటీ చైర్మన్ బీఎస్ గౌసులాజమ్

వైఎస్‌ఆర్‌సీపీలో 50 కుటుంబాలు చేరిక

చక్రాయపేట : కొన్ని శతాబ్దాలుగా ఉన్న దారి సమస్య జగనన్న ప్రభుత్వంలో పరిష్కారం కావడంతో యార్లవాండ్లపల్లె వాసులు రెండు విడతల్లో పూర్తిగా వైఎస్‌ఆర్ సీపీలో చేరారు. పది రోజుల క్రితం కొందరు వైసీపీ గూటికి చేరగా శుక్రవారం మిగిలిన వారు వైఎస్‌ఆర్‌సీపీలో మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి సమక్షంలో చేరారు. వీరికి కొండారెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. యార్లవాండ్లపల్లెకు చెందిన రామచంద్ర, ఈశ్వరయ్య, శివ, కొండయ్య, చెన్నప్ప, మునెయ్య, చిన్నచెన్నయ్య, సుబ్బయ్య, సుబ్బరాయుడు, గంగాధర, నాగేశ్వర, శేఖర, దేవేంద్ర, బాలయ్య, భీమయ్య, మణికంఠ, చంద్రశేఖర్, చెన్నయ్య, రాజమ్మ, చెన్నమ్మ, మల్లికతో పాటు మరికొన్ని కుటుంబాలు వైఎస్‌ఆర్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఊరు పుట్టినప్పటినుంచి దారి లేక ఇబ్బందులు పడేవారమన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక కొండారెడ్డి అవినాష్‌రెడ్డిలు రైతులతో చర్చించి భూములు కొని ఏకంగా ఊర్లోకి సిమెంట్‌రోడ్డు వేయించారన్నారు. జడ్పీటీసీ శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, సర్పంచ్ హర్షాద్, ఎంపీటీసీ శ్రీనివాసులు, నేతలు మునిరత్నంరెడ్డి, గంగిరెడ్డి, మధుసూదనరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు పాల్గొన్నారు.


యార్లవాండ్లపల్లె వాసులను వైఎస్‌ఆర్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న వైఎస్ కొండారెడ్డి

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండలంలోని అనిమెల గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ డీలర్ రామయ్య అనుచరులు, పుణ్యభూమి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు సాయినాథ శర్మ అనుచరులు శ్రువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి సాయినాథ శర్మ, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. సాయినాథశర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు గట్టిగా పోరాడాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచు నరేష్‌రెడ్డి, సంగమేశ్వర దేవస్థానం చైర్మన్ శివాంజనేయరెడ్డి, స్థానిక నాయకులు శ్రీనివాసుల్‌రెడ్డి, బీసీ నాయకుడు ప్రతాప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంగా జగనన్నే కావాలంటున్న ప్రజలు

వల్లూరు : రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా సంక్షేమ పాలనను అందించిన జగనన్నే మళ్లీ సీఎం కావాలని ప్రజలంతా గట్టిగా కోరుకుంటున్నారని కమలాపురం ఎమ్మెల్యే పీ రవీంద్రనాథరెడ్డి తెలిపారు. వల్లూరు మండలంలోని తప్పెట్ల గ్రామ పంచాయతీలో శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ఏపీఎస్ ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి, రాష్ట్ర పరిశ్రమల సలహాదారులు రాజోలు వీరారెడ్డితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి రూ.50 వేల నుంచి రూ.15 లక్షల వరకు ప్రయోజనం కలిగిందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు మా దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను వీలైనంత వరకు పరిష్కరించడానికి కృషి చేశామన్నారు. గత ప్రభుత్వాల పాలనలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోని నియోజకవర్గాన్ని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో రూ.6,800 కోట్లతో అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. మహానేత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గాలేరు నగరి సుజల శ్రవంతి ద్వారా చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాల్లో 2 లక్షల 75 వేల ఎకరాల భూమికి సాగు నీరందించడానికి చర్యలు చేపట్టారన్నారు. అందులో కేవలం కమలాపురం నియోజకవర్గంలోనే సుమారు 80 వేల ఎకరాల భూమికి సాగు నీరందనుందని వివరించారు. కరోనా మహమ్మారి వలన రెండు సంవత్సరాల పాటు ఆర్థిక పరిస్థితులు సహకరించక పోవడంతో మిగిలి వున్న పనులు పూర్తి కాలేదని, వచ్చే 5 ఏళ్లలో వాటిని పూర్తి చేసి సాగు నీరు అందిస్తామన్నారు. ఏపీఎస్‌ఆర్‌టీసీ చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలను అందించారన్నారు.


మీడియాతో మాట్లాడుతున్న రవీంద్రనాథరెడ్డి, అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి, రాజోలు వీరారెడ్డి

టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు కలిసి వచ్చినా ప్రజలంతా జగన్‌మోహన్‌రెడ్డి వైపే వున్నారన్నా రు. రాష్ట్ర పరిశ్రమల సలహాదారులు రాజోలు వీరారెడ్డి మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం హయాంలో ఇప్పటికే జిల్లాలో 25 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. కొప్పర్తి ఇండస్ట్రియల్ పార్కులో ఈ ప్రభుత్వం వచ్చాక పరిశ్రమల స్థాపన వేగవంతం అయిందన్నారు. కార్యక్రమలో మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

పెండ్లిమర్రి : ఇసుకపల్లె గ్రామ సచివాలయం పరిధిలోని 8 మంది గ్రామ వలంటీర్లు శుక్రవారం తమ విధులకు రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డికి అందజేశారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తామన్నారు.

లింగాలలో..

లింగాల : స్థానిక సచివాలయంలో పనిచేస్తున్న వలంటీర్లు 13 మంది స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. శుక్రవారం వారు ఎంపీడీఓ తేజోత్స్నకు రాజీనామా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తోంటే చంద్రబాబునాయుడులాంటి దుష్టశక్తులు అంతరాయం కలిగించారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సేవలు ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు.

జాగ్రత్తలతో అగ్నిప్రమాదాల నివారణ


అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

వేంపల్లె : జాగ్రత్తలు పాటిస్తే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చునని వేంపల్లె అగ్నిమాపక అధికారి కృష్ణమూర్తి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో, గండి రోడ్డులోని డాక్టర్ ఎస్ఎఫ్ బాషా ఆసుపత్రిలో సిబ్బందికి అగ్నిప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కమలాపురం : అగ్ని ప్రమాదాలు జరిగితే భయపడాల్సిన అవసరం లేదని, చిన్న చిన్న జాగ్రత్తలు పాటించి వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని ఎస్ఎఫ్ఓ శివశంకర్‌రెడ్డి తెలిపారు. అనంతరం ఎస్ఎఫ్ఓ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినపుడు 101కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : పట్టణంలోని దినేష్ నర్సింగ్ హోం, రాజరాఘవేంద్ర ఆసుపత్రులలో సిబ్బంది, ప్రజలకు అగ్నిప్రమాదాల నివారణపై ఫైర్‌స్టేషన్ ఇన్‌చార్జి అధికారి రామకృష్ణ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫైర్‌స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి ప్రమాదాలు సంభవించినప్పుడు ఏలా ఆరికట్టాలి అనే అంశంపై సిబ్బందికి అగ్ని మాపకశాఖాధికారి ఎస్.సత్యంరెడ్డి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆసుపత్రి యజామాన్యాలు, అగ్నిమాపకశాఖాధికారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బకు రోగులతో నిండుతున్న ఆసుపత్రులు


ఆసుపత్రిలో రోగులకు సెలైన్ బాటిళ్లు పెడుతున్న వైద్య సిబ్బంది

ఎర్రగుంట్ల : ఎండ తీవ్రత అధికమవడంతో ఎక్కువ మందికి వడదెబ్బ తగిలి ఆసుపత్రులలో చేరుతున్నారు. పట్టణంలోని అర్బన్ అసుపత్రి, రూరర్ అసుపత్రులలో రోగుల సంఖ్య పెరిగిపోతుందని వైద్యలు తెలుపుతున్నారు. శుక్రవారం అర్బన్ వైద్యశాలలో పెద్ద సంఖ్యలో రోగులు రావడంతో వీరందరికి సెలైన్ బాటిళ్లు పెట్టారు.

జమ్మలమడుగులో 4 నామినేషన్లు

జమ్మలమడుగు : జమ్మలమడుగు అసెంబ్లీ నియో జకవర్గానికి సంబంధించి శుక్రవారం నాలుగు నా మినేషన్లు వచ్చినట్లు రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం వైఎస్సార్‌సీపీ తరపున డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి ఒక సెట్టు అలాగే మరో సెట్టు ఎమ్మెల్యే సతీమణి మూలే క్రాంతి ప్రియ వైఎస్సార్‌సీపీ ఒక సెట్టు దాఖాలు చేశారు. బీజేపీ తరపున చదిపిరాల అదినారాయణరెడ్డి రెండవ సెట్టు వేశారు. జాతీయ చేతి వృత్తుల ఐక్య వేదిక పార్టీ తరపున కాటా రామదాసు నామినేషన్ వేశారు.